TELANGANA RISING 2047

T-SAT

# టైమ్స్

E-Magazine from T-SAT NETWORK

డిసెంబర్ 2025

Vol. VIII, Issue 05
























టి-సాట్ అందిస్తున్న ఉద్యోగ సమాచారంతో..

టి-సాట్ గతవార ప్రసార విశేషాలు మళ్ళీ మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

టైమ్స్
E-Magazine from T-SAT NETWORK
ఇ-మ్యాగజైన్



TSAT.TV
NOVEMBER 2025
Vol. VIII, Issue 05
http:softnet.telangana.gov.in



భూమ్మీద మనిషి పుట్టినప్పటినుంచి తిండి, స్థిర జీవనం కోసం ప్రపంచమంతటా నిరంతరం ప్రయాణిస్తూనే ఉంటాడు. ప్రస్తుతం అత్యున్నత జీవన ప్రమాణాలను వెతుక్కుంటూ ఇతర దేశాలకు వలస పరిపాటి అయిపోయింది. జన్మించిన ప్రాంతాన్ని వదిలి వేరే ప్రాంతాలకు శాశ్వతంగా లేదా తాత్కాలికంగా వెళ్ళడాన్ని "వలస" గా నిర్వచించవచ్చు. అది పని కోసమో, బతుకుదెరువుకో కావచ్చు. కాని, విపరీతమైన పేదరికం, వాతావరణ మార్పులు, విపత్తులు, అవినీతి, ఆర్థిక వ్యవస్థలు విచ్ఛిన్నం కావడం వలన జరిగే వలసలతో వలసదారులు అనేక ఇబ్బందులకు గురవతున్నారు. ఆకలి కేకలు, అనారోగ్యాలు విస్తృతంగా పెరిగి అమానుషంగా ప్రవర్తించే అవకాశముంది. ఈ నేపథ్యంలో వలస ప్రజల ఉనికిని, ప్రయోజనాలను పెంపొందించడానికి వలసదారులు, అతిధేయ సమాజాలు, ఆయా ప్రభుత్వాల మధ్య భాగస్వామ్యాలు నిర్మించబడటం చాలా ముఖ్యం. అందుకే వలసదారుల హక్కులు, రక్షణ, గౌరవాన్ని కల్పించేందుకు ప్రతీ ఏటా డిసెంబరు 18న అంతర్జాతీయ వలసదారుల దినోత్సవంగా జరిపేందుకు యుఎన్ జనరల్ అసెంబ్లీ పూనుకుంది. స్వేచ్ఛ, పని, వలస కార్మికుల యొక్క మానవ హక్కులు వంటి సమస్యలపై ప్రజల అభిప్రాయాలను పంచుకోవడం దీని లక్ష్యం. అయితే వారి భద్రతతో పాటు భవిష్యత్తు కోసం కార్యాచరణ ప్రణాళికలను అభివృద్ధి చేస్తే వారి మనుగడ సాధ్యమే!

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*

- బాల్య వివాహాల నివారణ, బాలికల విద్య ప్రాముఖ్యత: ప్రత్యేక కార్యక్రమం
- రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ: జీవన నైపుణ్యాలు, విలువల విద్య అవగాహన
- తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్షల కోసం గైడెన్స్ పాఠాలు
- గ్రామీణ బ్యాంకులలో ఉద్యోగాలు: టి-సాట్ అవగాహన తరగతులు
- ప్రతీ పరీక్షకు కంటెంట్ అందిస్తున్న ఏకైక నెట్వర్క్ ఛానల్ టి-సాట్
- నవంబర్ 2025, జాతీయ అంశాలతో రూపొందించిన కరెంట్ అఫైర్స్
- దేశవ్యాప్త సంస్థలు ప్రకటించిన ఉద్యోగావకాశాల సమాచారం
- క్యాన్సర్ చికిత్సలో రోబోటిక్ సర్జరీకి ఖచ్చితత్వం ఎక్కువ: డా. రవి చందర్
- జీవితంలో శాశ్వతమైనది మార్పు ఒక్కటే: సైకాలజిస్ట్ నెహ్రూ
- రైతుమిత్ర: మారుతున్న వాతావరణ పరిస్థితులు, అవశేషాల యాజమాన్యం
- వచ్చేవారం టి-సాట్ ప్రసారం చేస్తున్న ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

## బాల్య వివాహాల నివారణ, బాలికల విద్య ప్రాముఖ్యత: ప్రత్యేక కార్యక్రమం



తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ ఆధ్వర్యంలో "బాల్య వివాహాల నివారణ, బాలికల విద్య ప్రాముఖ్యత" అనే అంశంపై ప్రత్యక్ష కార్యక్రమం టి-సాట్ వేదికగా ప్రసారమైంది. ఈ సందర్భంగా కమీషన్ సభ్యులు ఎమ్. చందన మాట్లాడుతూ బాల్య వివాహాలకు గల కారణాలు, చట్టాలు, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్, సుప్రీం కోర్టు దిశానిర్దేశాలు, సమాజం ఎలాంటి పాత్ర పోషించాలి మొదలైనవి చర్చించడానికి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. ఎవిఎ సంస్థ, స్టేట్ కోఆర్డినేటర్ ఎ. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండి ఉండాలని పేర్కొన్నారు. నర్సింగ్ చదువుతున్న బి. కుసుమకుమారి తన విజయగాథను వినిపించారు. మునుగోడు, ఐసిడిఎస్ సీడీపీఓ డి. లావణ్య ప్రతీ స్కూల్లో బాల్య వివాహాల వలన వచ్చే నష్టాలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. .

### IBPS

ఐబిపిఎస్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఉన్న గ్రామీణ బ్యాంకులలో ఆఫీసర్స్, క్లెరికల్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న

Continued on page 05

### TGTET

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్షలు 2026 జనవరి మూడవ తేదీ నుంచి ముప్పైఒకటి వరకు నిర్వహించబడుతున్న

Continued on page 03

### GENREAL STUDIES

నిరుద్యోగ యువత ఎంతగానో ఎదురుచూస్తున్న ఉద్యోగ ప్రకటనలు వెలువడిన వెంటనే వెంటనే దరఖాస్తు చేసుకొని ఆయా

Continued on Page 09

### AROGYAMITHRA

ఆధునిక కాలంలో మనిషి జీవనశైలి లోని మార్పులకు అనుగుణంగా క్యాన్సర్ వ్యాధి పెరగడం ప్రారంభమైందని సీనియర్ సర్జికల్

Continued on page 09

### RAITHUMITHRA

మారుతున్న వాతావరణ పరిస్థితులను ఏ విధంగా తట్టుకోవాలి, అలాగే పంట అవశేషాల యాజమాన్య పద్ధతులు ఎలాంటివి మొదలైన

Continued on page 11

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

రంగారెడ్డి జిల్లా బాలల పరిరక్షణ అధికారి డా. జి. ప్రవీణ్ కుమార్ ఉపాధ్యాయులు, సమాజంలోని ఇతరులు బాల్య వివాహాల నిరోధానికి కృషి చేయాలని అన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పెర్సన్ ఎ.ఎమ్. రాజా రెడ్డి మాట్లాడుతూ తాము చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు.

## రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ: జీవన నైపుణ్యాలు, విలువల విద్య అవగాహన



తెలంగాణ పాఠశాల విద్యా శాఖ విద్యార్థులను ఉద్దేశించి విద్యాభివృద్ధి, కౌమార భద్రత మరియు సాధికారత, జీవన నైపుణ్యాలు, విలువల విద్య, మానసిక శ్రేయస్సును కోరే పలు ప్రత్యక్ష కార్యక్రమాలను టి-సాట్ వేదికగా ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే. గతవారం 15 నుండి 20 వరకు జరిగిన కార్యక్రమాలలో బయలాజికల్ సైన్స్, తెలుగు, ఆంగ్లం, గణితం వంటి పాఠ్యాంశాలపై ఎస్సీఈఆర్టీ, సైట్ సంస్థల నుండి వచ్చిన నిపుణులు సమగ్ర అవగాహన కల్పించారు. అనుబంధం, సహనం, బాధ్యత అనే అంశాన్ని గురించి సమగ్ర శిక్ష ఉపాధ్యాయులు సమగ్రంగా వివరించారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత స్థానాలకు ఎదిగిన పూర్వ విద్యార్థులు తమ విజయగాథలను వినిపించారు. ఈ నెల 22న జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన గణిత దినోత్సవం: యువ ఆలోచనాపరులకు స్ఫూర్తి అనే అంశంపై ఎస్సీఈఆర్టీ సభ్యులు దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యాలను వివరించారు.

## చరిత్రలో ఈ రోజు డిసెంబర్ 15

- సర్దార్ వల్లభాయ్ పటేల్ మరణ వార్షికోత్సవం – 1950
- పొట్టి శ్రీరాములు మరణం – 1952
- కస్తూరి రంగా అయ్యంగార్ (లాయర్, జర్నలిస్ట్) జయంతి – 1859
- బాపు పుట్టినరోజు (చిత్ర దర్శకుడు, చిత్రకారుడు, కార్టూనిస్ట్) – 1933
- తెలుగు సంగీత దర్శకుడు, గాయకుడు చక్రి మరణం – 2014
- అంతర్జాతీయ టీ దినోత్సవం

"మనకోసం చేసేది మనతోనే అంతరించిపోతుంది. ఇతరుల కోసం చేసేది శాశ్వతంగా నిలిచి ఉంటుంది" – మహాత్మాగాంధీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్షల కోసం గైడెన్స్ పాఠాలు




ఉపాధ్యాయ అర్హత పరీక్షలు వచ్చే సంవత్సరం 2026, జనవరి 3 నుంచి నెలాఖరు వరకు జరగనున్న సంగతి తెలిసిందే. ప్రతీ సంవత్సరం రెండు విడతలలో జరిగే పరీక్షలను ఉద్దేశించి టి-సాట్ ప్రత్యేక అవగాహన తరగతులను రూపొందించి ప్రసారం చేస్తున్నది. తద్వారా కాబోయే ఔత్సాహిక ఉపాధ్యాయులుగా అర్హత సాధించేందుకు ఇతోధికంగా టి-సాట్ కృషి చేస్తుంది. గత వారం క్లాసులలో ఇంగ్లీష్ పేపర్ 1 లో ప్రెసిస్ రైటింగ్, లెటర్ రైటింగ్, ఫొనెటిక్స్, స్ట్రెస్, రిథమ్ అండ్ ఇంటోనేషన్ మొదలైన పాఠాలను బోధించారు. ఫిజిక్స్ పేపర్ 2 లో ఫ్రిక్షన్, గణితంలో అల్జీబ్రా, జ్యామెట్రీ, ఫ్రేక్షన్స్, అర్థమేటిక్ పాఠాలు ప్రసారమయ్యాయి. సోషల్ సబ్జెక్ట లో మొదటి ప్రపంచ యుద్ధం, ఆర్థిక మాంద్యం, సోషల్ పెడగాగీ, ఆహార భద్రత మొదలైన కార్యక్రమాలు ప్రసారమయ్యాయి. తెలుగు పేపర్ 2 లో భాగంగా చందస్సు, ప్రక్రియలు, తెలంగాణ కవులు, బోధనా పద్ధతులు వంటి పాఠాలను నిపుణులు సోదాహరణంగా బోధించారు.

| TGTET |
|---|
| TG TET 2026 - PAPER-2 \| Physics - Rotatory Motion \| T-SAT |
| TG TET 2026 - PAPER-1 \| English - Conjunctions \| T-SAT |
| TG TET 2026 - PAPER-1&2 \| CDP : Right to Education (RTE) Act - 2009, NEP - 2005 |
| TG TET 2026 - PAPER - II \| తెలుగు - వాక్యాలు, లింగాలు, వచనాలు \| T-SAT |
| TG TET 2026 - PAPER-1 \| English - Precis Writing \| T-SAT |
| TG TET 2026 - PAPER-2 \| Physics - Friction \| T-SAT |
| TG TET 2026 - PAPER-1&2 \| Child Development Pedagogy : Rights, NCF 2005 \| T-SAT |
| TG TET 2026 - PAPER - II \| తెలుగు - ఛందస్సు \| T-SAT |
| TG TET 2026 - PAPER-1 \| English - Letter Writing Format and Types \| T-SAT |
| TG TET 2026 - PAPER-1 \| Maths - Algebra (Part-1) \| T-SAT |
| TG TET 2026 - PAPER - II \| Social - మొదటి ప్రపంచ యుద్ధం 1914-1918 \| T-SAT |
| TG TET 2026 - PAPER - II \| తెలుగు - ప్రక్రియలు \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| English - Perspectives of Language \| T-SAT |
| TG TET 2026 - PAPER-1 \| Maths - Algebra (Part-2) \| T-SAT |
| TG TET 2026 - PAPER - II \| Social - Aardhika mandhyam \| T-SAT |
| TG TET 2026 - PAPER - II \| తెలుగు - తెలంగాణ కవులు (పార్ట్-1) \| T-SAT |

"మనం చేసిన పని అద్భుతంగా ఉండాలంటే దాన్ని ప్రేమించడం నేర్చుకోవాలి" - ఐన్‌స్టీన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

# TGTET

| |
|---|
| TG TET 2026 - PAPER - II \| Social - Social Pedagogy - Evaluation \| T-SAT |
| TG TET 2026 - PAPER - II \| తెలుగు - తెలంగాణ కవులు (పార్ట్-2) \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| English - Theories of Language Learning \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| English : Pedagogy - The Phonetics Of English Language \| T-SAT |
| TG TET 2026 - PAPER-1 \| Maths - రేఖా గణితం (Geometry) (Part-2) \| T-SAT |
| TG TET 2026 - PAPER - II \| Social - Diversity On The Earth Map, Scale \| T-Sat |
| TG TET 2026 - PAPER - II \| తెలుగు - బోధన పద్ధతులు - భాష - వివిధ భావనలు \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| English : Pedagogy - Stress, Rhythm and Intonation \| T-SAT |
| TG TET 2026 - PAPER-1 \| Maths - Fractions \| T-SAT |
| TG TET 2026 - PAPER - II \| Social - Food Security (ఆహార భద్రత) \| T-SAT |
| TG TET 2026 - PAPER - II \| తెలుగు - బోధన పద్ధతులు - భాషా స్వభావం \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు డిసెంబర్ 16

- బహ్రెయిన్ జాతీయ దినోత్సవం
- విజయ్ దివస్ (1971 యుద్ధంలో పాకిస్తాన్ పై విజయం సాధించినందుకు) – 1971
- సాలార్‌జంగ్ మ్యూజియం ను అప్పటి ప్రధానమంత్రి, జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభించాడు – 1951
- ప్రధాన మంత్రి, మన్మోహన్ సింగ్ డిడి డైరెక్ట్ ప్లస్ ఇండియా యొక్క మొట్టమొదటి ఉచిత డైరెక్ట్-టు-హోమ్ (డిటిహెచ్) ప్రసార సేవను ప్రారంభించారు – 2004
- భారత్-పాకిస్తాన్ మూడవ యుద్ధం ముగిసినది – 1971
- బంగ్లాదేశ్ ప్రత్యేక దేశంగా ఏర్పడింది – 1971
- ఆదుర్తి సుబ్బారావు, తెలుగు సినిమా దర్శకుడు, నిర్మాత, రచయిత జయంతి - 1912

"శరీరానికి వ్యాయామం అవసరమైనట్లే మెదడుకు పుస్తక పఠనం అవసరం" - అబ్రహం లింకన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## గ్రామీణ బ్యాంకులలో ఉద్యోగాలు: టి-సాట్ అవగాహన తరగతులు




ఐబిపిఎస్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఉన్న గ్రామీణ బ్యాంకులలో అఫీసర్స్, క్లెరికల్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న ఔత్సాహిక అభ్యర్థులను ఉద్దేశించి టి-సాట్ గైడెన్స్ తరగతులను ప్రసారం చేస్తున్నది. నిపుణుల ఆధ్వర్యంలో రూపొందించిన గైడెన్స్ క్లాసులు ప్రతీ రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో విద్య, నిపుణ ఛానళ్ళలో ప్రసారం చేయడమే కాకుండా అభ్యర్థులు వీలైన సమయంలో పున:పరిశీలన చేసే విధంగా టి-సాట్ యాప్ లలో, యూట్యూబ్ లో నిక్షిప్తం చేయడం జరిగింది. మరి గత వారం ప్రసారమైన శిక్షణా తరగతులను పరిశీలిద్దాం. న్యూమెరికల్ ఎబిలిటీలో నంబర్ సిస్టమ్, యావరేజ్, పెర్సెంటేజెస్ పాఠ్యాంశాలపై సంపూర్ణ అవగాహన కల్పించారు నిపుణులు. కంప్యూటర్ నాలెడ్జ్ లో భాగంగా కంప్యూటర్ చరిత్ర, కంప్యూటర్ హార్డ్వేర్ అండ్ ఐఒ డివైజెస్, సాఫ్ట్వేర్, ఎమ్ఎస్ ఆఫీస్, పవర్ పాయింట్ అండ్ రీజనింగ్ లో కౌంటింగ్ నంబర్ ఆఫ్ ట్రయాంగిల్స్ అండ్ స్క్వేర్స్ గురించిన సమగ్ర సమాచారాన్ని నిపుణులు అందించారు.


## IBPS

| |
|---|
| IBPS Crash Course - Quantitative Aptitude - Number System (Part-3) \| T-SAT |
| IBPS Crash Course - Computer Knowledge - Computer Languages & Computing \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Number System (Part-4) \| T-SAT |
| IBPS Crash Course - History of Computers - History and Memory \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Number System (Part-5) \| T-SAT |
| IBPS Crash Course - Computer Knowledge - Computer Hardware & Input, Output Devices \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Number System (Part-6) \| T-SAT |
| IBPS Crash Course - Computer Knowledge - Networking and Communication \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Average (Part-1) \| T-SAT |
| IBPS Crash Course - Computer Knowledge - Computer Software \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Average (Part-2) \| T-SAT |
| IBPS Crash Course - Computer Knowledge - Computer Aptitude - Computer Network\| T-SAT |
| IBPS Crash Course - Computer Knowledge - Ms Office - Ms Power Point \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Percentages (Part-1) \| T-SAT |
| IBPS Crash Course - Reasoning Aptitude- Counting the Numbers of Triangles & Squares (Part-1) \| T-SAT |

"ఎందుకు పని చేస్తున్నాం? ఫలితమేంటి? విజయం సాధించగలమా? ఈ మూడు ప్రశ్నలు వేసుకోకుండా ఏ పనీ మొదలుపెట్టొద్దు" — చాణక్యుడు

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## ప్రతీ పరీక్షకు కంటెంట్ అందిస్తున్న ఏకైక ఛానల్ టి-సాట్




నిరుద్యోగ యువత ఎంతగానో ఎదురుచూస్తున్న ఉద్యోగ ప్రకటనలు వెలువడిన వెంటనే వెంటనే దరఖాస్తు చేసుకొని ఆయా సిలబస్ ల ఆధారంగా దీక్షగా చదవడం మొదలుపెడతారు. ప్రస్తుతం మనం ఉంటున్న కంప్యూటర్ యుగంలో గైడు పుస్తకాలొక్కటే కాదు, అవగాహన క్లాసులను నిర్వహిస్తున్న కోచింగ్ సంస్థలు, లైబ్రరీలు, టెలివిజన్ సంస్థలు ప్రసారం చేస్తున్న శిక్షణా పాఠాలవైపు దృష్టి మరల్చి తమ నైపుణ్యాలను మెరుగుపరచుకుంటూ ఉంటారు. అయితే వీటన్నింటికి చెక్ పెట్టి అన్నీ ఒకే వేదిక వద్ద లభ్యమయ్యేలా టి-సాట్ నెట్వర్క్ "జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్" శీర్షికన పోటీ పరీక్షలన్నింటికి కలిపి అవగాహన తరగతులు రూపొందించి ప్రసారం చేస్తోంది. గత వారం ప్రసారమైన కార్యక్రమాలలో సామాజిక వెలి, తెలంగాణ ఆధునిక చరిత్ర, ఇండియన్ జాగ్రఫీ, ఇండియన్ ఎకానమీ సబ్జెక్టులలోని వివిధ అంశాలను నిపుణులు సోదాహరణంగా బోధించారు.

## GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

| |
|---|
| Social Exclusion - జోగిని / దేవదాసి (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana History (Modern) - Girijana Udyamalu (Part-1) \| General Studies for All CE \| T-SAT |
| Indian Geography - Soils (నేలలు) (Part-1) \|\| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| #Economy - Banks (బ్యాంకులు) (Part-1) \| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Telangana History (Modern) - Girijana Udyamalu (గిరిజన ఉద్యమాలు) (P-2) \| General Studies for All CE |
| Indian Geography - Soils (నేలలు) (Part-2) \|\| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Indian Economy - Banks (బ్యాంకులు) (Part-2) \| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Social Exclusion - Bonded Labour (వెట్టి చాకిరి) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Social Exclusion - Fluorosis (ఫ్లోరోసిస్) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana History (Modern) - Telangana Sayudha Poratam (Part-1) \| General Studies for All CE |
| Telangana History (Modern) - Telangana Sayudha Poratam (Part-2) \| General Studies for All CE |
| Social Exclusion - Communalism (మతతత్వం) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Geography - Minerals (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian Economy - ఆర్థిక సంస్కరణలు (Part-2) \| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Social Exclusion - Regionalism (ప్రాంతీయతత్వం) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana History (Modern) - Operation Polo (Part-1) \| General Studies for All CE \| T-SAT |
| Indian Geography- Industries (పరిశ్రమలు)(Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |

"మనకు ఒక్క సమస్యా లేదంటే మనం జీవితంలో ఎప్పుడూ కొత్తగా ప్రయత్నించలేదని అర్థం" — ప్లేటో

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

| |
|---|
| Indian Economy - Development Index \| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Telangana History (Modern) - Operation Polo (Part-2) \| General Studies for All CE \| T-SAT |
| Indian Geography- Industries (పరిశ్రమలు)(Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Social Exclusion - Terrorism (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian Economy - Development International Trade (Part-01) \| General Studies For All \|\| T-SAT |
| Social Exclusion - Terrorism (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian Economy - Development International Trade (P-2) \| General Studies For All Competitive Exams |
| Indian History - Indus Valley Civilization (Part-1) \| General Studies for all Competitive Exams |
| Indian Geography- India-Transport (భారత దేశం-రవాణా సౌకర్యాలు) (Part-1) \| General Studies for All CE |

## చరిత్రలో ఈ రోజు డిసెంబర్ 17

- పెన్షనర్ల దినోత్సవం
- భూటాన్ జాతీయ దినోత్సవం
- ప్రముఖ స్వాతంత్ర్యోద్యమ నాయకుడు, డా. భోగరాజు పట్టాభి సీతారామయ్య మరణం – 1959
- భారత ప్రధాన న్యాయమూర్తి. తాత్కాలిక రాష్ట్రపతిగా పనిచేసిన మహమ్మద్ హిదయతుల్లా జననం – 1905
- స్వాతంత్ర సమరయోధుడు హరి దేవ్ జోషి పుట్టినరోజు – 1920
- సినీనటి జయసుధ పుట్టినరోజు – 1958

## నవంబర్ 2025, జాతీయ అంశాలతో రూపొందించిన కరెంట్ అఫైర్స్




దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులు, నూతనంగా అభివృద్ధి చేస్తున్న అంశాలతో పాటు, వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న పరిణామాల్ని వివరించేలా టి-సాట్ రూపొందిస్తున్న కార్యక్రమాలు కరెంట్ అఫైర్స్. ఈ వారం నవంబర్ మాసంలో జరిగిన పరిణామాలు ఇందులో ఉన్నాయి. జీఎస్టీ రిఫార్మ్స్ గురించి సంపూర్ణ సమాచారంతో పాటు, జమిలీ ఎన్నికలపై లేటెస్ట్ అప్డేట్, సుప్రీంకోర్టు ఇచ్చిన ముఖ్యమైన తీర్పులు, వివిధ ప్రభుత్వ శాఖలు విడుదల చేసిన నివేదికలు, గణాంకాలు వాటి సంపూర్ణ విశ్లేషణ, మనదేశంలో జరిగిన అతిముఖ్యమైన అంతర్జాతీయ సమావేశాలు, మనదేశంలో జరిగిన ప్రముఖ నియామకాలు, వార్తల్లో నిలిచిన వ్యక్తులు... ఇత్యాది అనేక అంశాలతో ఈ కార్యక్రమం ఆసక్తిని రేకెత్తిస్తుంది.

“మనసు చెప్పినట్లు వినడం కాదు, మనం చెప్పినట్లు మనసు వినేలా చేసుకోవాలి” - గౌతమ బుద్ధుడు

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# దేశవ్యాప్త సంస్థలు ప్రకటించిన ఉద్యోగావకాశాల సమాచారం

## ఉద్యోగాలు :

- యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ - నేషనల్ డిఫెన్స్ అకాడమి & నావల్ అకాడమిలో వివిధ పోస్టులు
- మంగళగిరి – ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో సీనియర్ రెసిడెంట్ పోస్టులు
- కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన మెకాన్ లిమిటెడ్ లో జూనియర్ ఇంజినీర్, జూనియర్ ఆఫీసర్ పోస్టులు
- సీఎస్ఐఆర్ – నేషనల్ కెమికల్ ల్యాబొరేటరీలో టెక్నీషియన్, టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులు
- న్యూడిల్లీ - యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో ఎగ్జామినర్ ఆఫ్ ట్రేడ్ మార్క్స్ అండ్ జియోగ్రాఫికల్ ఇండికేషన్స్, డిప్యూటీ డైరెక్టర్ తదితర పోస్టులు
- డిఫెన్స్ రిసెర్చ్ & డెవలప్మెంట్ ఆర్గనైషన్(DRDO)-సెంటర్ ఫర్ పర్సనల్ ట్యాలెంట్ మేనేజ్ మెంట్(CEPTAM)లో సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్ -బి, టెక్నీషియన్ -ఎ పోస్టులు
- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ- కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్(CUET-PG 2026)లో పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్స్ ప్రవేశాలు
- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ – నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీలో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, డాక్టోరల్ ప్రోగ్రామ్ ప్రవేశాలు
- లక్నో యూనివర్సిటీలో రీసెర్చ్ ఇన్వెస్టిగేటర్, డేటా అసిస్టెంట్, రీసెర్చ్ ఫెలో 1&2 పోస్టులు
- యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ – ఇండియన్ మిలిటరీ అకాడమి, ఇండియన్ నావల్ అకాడమి, ఎయిర్ ఫోర్స్ అకాడమి, ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమిల్లో కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్(2026) ప్రవేశాలు
- న్యూడిల్లీ సబార్డినేటర్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డులో టాస్కింగ్ స్టాఫ్ పోస్టులు
- నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రెయినింగ్ లో నాన్ అకడమిక్ (లెవెల్-2-5, 6-8, 10-12)
- ప్రభుత్వ సంస్థ ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్ లో అసోసియేట్ ఇంజినీర్ పోస్టులు
- వరంగల్ – నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సూపరింటెండెంట్ ఇంజినీర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, అసిస్టెంట్ ఇంజినీర్ తదితర పోస్టులు


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

- రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ లో జనరల్ మేనేజర్, డిప్యూటీ మేనేజర్, చీఫ్ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ తదితర పోస్టులు
- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సర్వీసెస్ బోర్డులో డేటా సైంటిస్ట్, డేటా ఇంజినీర్, అకౌంట్స్ స్పెషలిస్ట్ తదితర పోస్టులు
- ప్రభుత్వ సంస్థ రైట్స్ లిమిటెడ్ లో సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్ (మెకానికల్) పోస్టులు
- హైదరాబాద్ – ఎంఎస్ఎంఈటూల్ రూం – సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ లో పీజీ డిప్లొమా ఇన్ టూల్ డిజైన్ అండ్ సీఏడీ/సీఏఎం పోస్టులు
- భోపాల్ – ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ లో జూనియర్ అసిస్టెంట్, ల్యాబ్ అసిస్టెంట్ తదితర పోస్టులు
- డిల్లీ యూనివర్సిటీ – మైత్రేయి కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు
- సీఎస్ఐఆర్ - అడ్వాన్స్డ్ మెటీరియల్ అండ్ ప్రాసెస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ లో టెక్నికల్ అసిస్టెంట్, టెక్నీషియన్ పోస్టులు

## చరిత్రలో ఈ రోజు- డిసెంబర్ 18

- సూర్యకుమారి వర్ధంతి
- అంతర్జాతీయ వలస దినోత్సవం
- నైజీరియా జాతీయ దినోత్సవం
- జాతీయ మ్యూజియం డిల్లీలో ప్రారంభించిన రోజు (1960)
- గరిమెళ్ళ సత్యనారాయణ (తెలుగు కవి) వర్ధంతి (1952)

## క్యాన్సర్ చికిత్సలో రోబోటిక్ సర్జరీకి ఖచ్చితత్వం ఎక్కువ: డా. రవి చందర్



ఆధునిక కాలంలో మనిషి జీవనశైలి లోని మార్పులకు అనుగుణంగా క్యాన్సర్ వ్యాధి పెరగడం ప్రారంభమైందని సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్ అండ్ రోబోటిక్ సర్జన్ డా. రవి చందర్ వెలిగేటి అన్నారు. టి-సాట్ ప్రతీ శుక్రవారం ప్రసారం చేస్తున్న ఆరోగ్యమిత్ర కార్యక్రమంలో "నొప్పి తక్కువ, ఖచ్చితత్వం ఎక్కువ: క్యాన్సర్ కు రోబోటిక్ సర్జరీ అనే అంశంపై డా. రవి అవగాహన కల్పించారు. ధూమపానం, అధిక క్రొవ్వు పదార్ధాలు తినడం, శారీరక శ్రమ లేకపోవడం, అధిక బరువు, ముఖ్యంగా కాలుష్యకారకాల వలన క్యాన్సర్ వ్యాధి ముదిరిపోతున్నదని అన్నారు. క్యాన్సర్ వ్యాధి చికిత్స కోసం ఒకప్పుడూ చేసే లేప్రోస్కోపిక్ సర్జరీ కంటే రోబోటిక్ సర్జరీ చాలా మెరుగైనదని డాక్టర్ పేర్కొన్నారు. రోబోటిక్ సర్జరీలో నొప్పి తక్కువని, ఖచ్చితత్వం ఎక్కువగా ఉంటుందని, క్యాన్సర్ కణాలను సాధ్యమైనంతవరకు తొలగించవచ్చని, రక్తస్రావాన్ని తగ్గించవచ్చని అన్నారు.

"ఘన విజయాలు సాధించడానికి అంకిత భావంతో పనిచేయండి" - అబ్దుల్ కలాం

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## చరిత్రలో ఈ రోజు డిసెంబర్ 19

- గోవా విముక్తి దినోత్సవం (1961)
- డామన్ మరియు డయ్యూ విముక్తి దినం (1961)
- కోట శివరామ కారంత్ వర్ధంతి (1997)

### జీవితంలో శాశ్వతమైనది మార్పు ఒక్కటే: సైకాలజిస్ట్ నెహ్రూ




సందిగ్ధంలో ఉన్న ప్రస్థుత స్థితి నుండి ఉజ్వల భవిష్యత్తు కోసం చేసే ఆలోచనను మార్పు అంటామని సైకాలజిస్ట్ పి. జవహర్ లాల్ నెహ్రూ అన్నారు. టి-సాట్ ప్రసారం చేస్తున్న మనోమిత్ర కార్యక్రమంలో నేను మారగలను అనే అంశంపై మాట్లాడుతూ మార్పు కోసం చేసే ప్రతీ మంచి ఆలోచన మనకు అనుకూలమైనదే అని అన్నారు. అంతేకాదు, అనుకూలంగా మలచుకుంటేనే జీవితం సార్ధకమవుతుందని, అది మార్పుకు నాంది అని అన్నారు. మనలో ఉన్న భావోద్వేగాలకు అనుగుణంగా ఉన్నత స్థితికి చేరుకునేందుకు మార్పును అంగీకరించాలని, జీవితంలో శాశ్వతమైనది మార్పు ఒక్కటేనని అంటారు సైకాలజిస్ట్ పి. నెహ్రూ. ప్రతికూల ఆలోచనలతో జీవితాన్ని అనర్ధం చేసుకోకుండా తార్కిక ఆలోచనలతో ఉన్నత స్థితికి చేరుకోవడానికి సరైన మార్పును కోరుకుంటే జీవితం ఆనందమయం అవుతుందని అన్నారు.

## చరిత్రలో ఈ రోజు డిసెంబర్ 20

- అంతర్జాతీయ మానవ సంఘీభావ దినోత్సవం
- సాంఘిక సంస్కర్త దేవ్ ఆత్మ జయంతి (1850)
- జెస్సికా లాల్ హత్య కేసులో సిద్ధార్థ్ వశిష్ఠ అలియాస్ మను శర్మకు ఢిల్లీ హైకోర్టు యావజ్జీవ శిక్ష విధించింది (2006)

"ధైర్యవంతుడంటే భయం తెలియని వాడు కాదు, భయాన్ని జయించినవాడు" - నెల్సన్ మండేలా

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## రైతుమిత్ర: మారుతున్న వాతావరణ పరిస్థితులు, అవశేషాల యాజమాన్యం



మారుతున్న వాతావరణ పరిస్థితులను ఏ విధంగా తట్టుకోవాలి, అలాగే పంట అవశేషాల యాజమాన్య పద్ధతులు ఎలాంటివి మొదలైన వివరాలను వ్యవసాయ శాస్త్రవేత్త డా. టి. చైతన్య తెలియజేశారు. వ్యవసాయ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో "మారుతున్న వాతావరణ పరిస్థితులు - వివిధ పంట అవశేషాల యాజమాన్య పద్ధతులు" అనే అంశంపై శాస్త్రవేత్త మాట్లాడుతూ వాతావరణ కాలుష్యానికి కారణాలు, ఆర్గానిక్ కార్బన్ భూమిలో తగ్గితే ఏమవుతుంది, గ్లోబల్ వార్మింగ్, గ్రీన్ హౌస్ పెరగడం ద్వారా జరిగే నష్టాలు, అలాగే పంట అవశేషాలను కాల్చడం వలన ఏర్పడే విపత్తుల గురించి తెలిపారు. సుస్థిర, సేంద్రియ వ్యవసాయం, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీల గురించి వివరించారు. పంటకు అనువైన రసాయన ఎరువులను ఎంత మోతాదులో వాడాలో తెలుసుకొని పిచికారి చేస్తే ఎక్కువ లాభం పొందవచ్చునని రైతులకు సలహాలు, సూచనలు అందించారు.

## చరిత్రలో ఈ రోజు డిసెంబర్ 21

- స్టాలిన్ జయంతి (1879)
- 1968లో, అపోలో 8, NASA మానవులను చంద్రునిపైకి తీసుకెళ్లడానికి ప్రపంచంలోని మొట్టమొదటి ప్రయత్నం ప్రారంభించబడింది.
- ప్రముఖ సినీ నటుడు గోవింద పుట్టిన రోజు (1963)
- మొఘల్ చక్రవర్తి అక్బర్ కు విశ్వసనీయ జనరల్ అయిన రాజ్‌పుత్ పాలకుడు రాజా మాన్ సింగ్ జన్మ దినం (1550)




"ప్రశ్నించడం మానేస్తే బానిసత్వానికి అలవాటు పడుతున్నట్లే" - బి. ఆర్. అంబేద్కర్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

### వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

డిశంబర్ 22nd Rythumithra

04:00PM – 05:00PM

డిశంబర్ 24th Saagu Chattalu

04:00PM – 05:00PM

డిశంబర్ 25th MANO MITHRA

04:00PM – 05:00PM

డిశంబర్ 26th Aarogya Mithra

04:00PM – 05:00PM

డిశంబర్ 27th Vyavasayam

04:00PM – 05:00PM

డిశంబర్ 23rd Spoorthy

11:00AM – 12:00PM





All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
| --- | --- |
| డిశంబర్ 28th<br>Horticulture<br>04:00PM – 05:00PM<br>డిశంబర్ 22 నుంచి డిశంబర్ 28 వరకు<br>VYAVASAYAM SPECIAL<br>05:00AM – 06:00AM<br>డిశంబర్ 22 నుంచి డిశంబర్ 28 వరకు<br>OSMANIA UNIVERSITY<br>08:30AM – 10:00AM<br>డిశంబర్ 22 నుంచి డిశంబర్ 28 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>12:00PM – 01:00PM<br>03:00PM – 04:00PM<br>డిశంబర్ 22 నుంచి డిశంబర్ 28 వరకు<br>CURRENT AFFAIRS<br>01:30PM – 02:00PM<br>డిశంబర్ 22 నుంచి డిశంబర్ 28 వరకు | డిశంబర్ 22 నుంచి డిశంబర్ 28 వరకు<br>TEACHER ELIGIBILITY TEST 2026<br>05:00AM – 05:30AM<br>05:30AM – 06:00AM<br>06:00AM – 06:30AM<br>06:30AM – 07:00AM<br>డిశంబర్ 22 నుంచి డిశంబర్ 28 వరకు<br>IBPS/RRB<br>07:00AM – 08:00AM<br>08:00AM – 09:00AM<br>డిశంబర్ 22 నుంచి డిశంబర్ 27 వరకు<br>SIET<br>09:30AM - 10:00AM<br>10:00AM - 10:30AM<br>12:00PM - 12:30PM<br>01:30PM - 02:00PM<br>02:00PM - 02:30PM |

Watch Live
YouTube Subscribe
https://www.youtube.com/tsatnetwork
LIKE US ON facebook
https://www.facebook.com/tsatnetwork
Follow us on X
https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| DR. BRAOU | డిశంబర్ 28th MANOMITHRA |
| 02:00PM – 03:00PM | 12:00PM – 01:00PM |
| డిశంబర్ 22 నుంచి డిశంబర్ 28 వరకు | డిశంబర్ 22 నుంచి డిశంబర్ 28 వరకు DR. BROAU |
| TEACHER ELIGIBILITY TEST 2026 | 12:30PM – 01:30PM |
| 05:00PM – 05:30PM | డిశంబర్ 22 నుంచి డిశంబర్ 28 వరకు CURRENT AFFAIRS |
| 05:30PM – 06:00PM | 03:10PM – 03:35PM |
| 06:00PM – 06:30PM | డిశంబర్ 22 నుంచి డిశంబర్ 28 వరకుGS FOR ALL COMPETITIVE EXAMS |
| 06:30PM – 07:00PM | 05:00PM - 05:30PM |
| డిశంబర్ 22 నుంచి డిశంబర్ 28 వరకు | 05:30PM - 06:00PM |
| IBPS/RRB | 09:00PM - 09:30PM |
| 07:00PM – 08:00PM | 09:30PM - 10:00PM |
| 08:00PM – 09:00PM | డిశంబర్ 22 నుంచి డిశంబర్ 28 వరకు OSMANIA UNIVERSITY |
| | 10:00PM – 11:30PM |
| | డిశంబర్ 22nd Spoorthy |
| | 07:00PM – 08:00PM |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation; B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live
YouTube Subscribe https://www.youtube.com/tsatnetwork
LIKE US ON facebook https://www.facebook.com/tsatnetwork
Follow us on X https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store

Sri BODANAPALLY VENUGOPAL REDDY, CEO, T-SAT Network, Department of IT E&C, Government of Telangana State